# దినములతో సంబంధం లేదంటున్న దొంగ బోధకులు

దినాలతో సంబంధంలేదట, అన్ని దినాలు సమానమేనట, అది అపోస్తలుల బోధట; బైబిలు ఏమి చెప్తుందో చూద్దామా! ఈ దొంగ అపోస్తలుల (2 కొరింథీ 11:13,14) బోధను వాక్యంతో అరికడదామా! అయితే లేఖనాలను పరిశీలిద్దాం.

**దినములను ప్రవేశపెట్టింది పరమతండ్రియైన యావె.**

1. ఒక దినమాయెను.....................ఆది 1:5 (ఆదివారము)
2. రెండవ దినమాయెను.................ఆది 1:8 (సోమవారము)
3. మూడవ దినమాయెను................ఆది 1:13 (మంగళవారము)
4. నాలుగవ దినమాయెను...............ఆది 1:19 (బుధవారము)
5. అయిదవ దినమాయెను...............ఆది 1:23 (గురువారము)
6. ఆరవ దినమాయెను...................ఆది 1:31 (శుక్రవారము)
7. యేడవ దినమున విశ్రమించెను..... ఆది 2:3 (శనివారము)

కాబట్టి ఎలోహీం ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరిచెను ఆది 2:3. **యేడవ దినమంటే విశ్రాంతి దినమనే సంగతి చాలా మంది క్రైస్తవ బోధకులకే తెలియదు.**

ఒకసారి ఒక పెద్ద (గుడ్డి) బోధకుడు "యేడవదినమంటే శనివారమని మొదటిదినమంటే ఆదివారమని బైబిల్లో ఎక్కడుందో చూపించు" అన్నాడు. ఇతడు ఒక అపోస్తలుడట, ఇతడు బోధించేది అపోస్తలుల బోధంట. అయితే మత్తయి 28:1. చదువు అన్నాను.

**విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత ఆదివారమున, మత్తయి 28:1.** నిజమైన అపోస్తలులైతే వాక్యం తీసి నోరు ముయ్యిస్తారు. కాని ఇతడు దొంగఅపోస్తలుడు గనుక వాక్యం తీసి చూపించగానే నోరు మూసుకున్నాడు. వదరబోతుల నోర్లు ముయ్యించవలసిన బాధ్యత వాక్యము నెరిగిన మనపై ఉంది. అన్ని దినాలు సమానమేనని బైబిల్లో ఎక్కడుందో చూపించమని తిరిగి ప్రశ్నించాను. దానికి అతడు కొంటెగా రోమా 14:5 తీసి తప్పించుకోవడాన్ని ప్రయత్నించాడు. అది మనుష్యులు అనుకుంటున్న అభిప్రాయము (సామె 18:2) గాని పరమతండ్రి చెప్పిన మాట కాదు. అదే రోమా 14:6 చూడమన్నాను **"దినమును లక్ష్యపెట్టువాడు సర్వాధికారి కోసమే లక్ష్యపెట్టుచున్నాడు."** పరమతండ్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక దినములు ముందు తెలుసుకుంటే దినాల సంగతి ఏదో నీకు అర్థమవుతుంది. గనుక ఒకసారి లేవీయకాండం 23 అధ్యాయం పూర్తిగా చదివి, అలాగే యోబు 24:1 కూడా చదివి ఆయన ప్రత్యేక దినాలు ఏమిటో తెల్సుకోమన్నాను. ఏ దినము ఏమిటో ఇతడికి తెలియదు ఇతడు ఒక పెద్ద బోధకుడు. చెపితే వినడు అడిగితే చెప్పడు యిర్మీయా 7:27,28 లోని దొంగ రకాలు వీరే. ఏదో విధంగా సబ్బాతుని తప్పించెయ్యాడాన్ని ఈ దొంగ బోధకులు ఆడే నాటకాలు యివి. గలతీ 4:10 కి వెళ్ళాడు. దీని అర్థమూ ఇతడికి తెలియదు. కొలస్సీ 2:16,17 తీసాడు. సమాధానం చెప్పాను. ఇంకా ఏమైనా సాకులు ఉన్నాయోమో చూడు అన్నాను. ఏవిధం చేతనైనా సత్యాన్ని

మూసి వెయ్యడానికే ఈ దొంగ భోధకులు తప్పుడు అర్థాలు చెప్పుతూ తప్పించుకుని తిరుగుతూ ఉంటారు. దినాలతో సంబంధం లేదంటున్న దొంగ బోధకుల్లారా! ఈక్రింది దినాలను మీరు ఎలా బోధిస్తారో నాకు కొంచెం వివరంగా చెప్పండి.

1. విశ్రాంతిదినము........................................ మత్తయి 12:8, 24:20,
2. పనిచేయదగిన ఆరు దినములు ..........................లూకా 13:14, యెహె 46:1
   (ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, దినములు కావా?)
3. ఉపవాస దినము................................................ అ॥కార్య 27:9.
4. పెంతెకోస్తను పండుగ దినము................................. అ॥కార్య 2:1
5. ఆ దినములు పులియని రొట్టెల పండుగ దినములు.......... అ॥కార్య 12:3
6. విమర్శ దినము ...............................................రోమా 2:16
7. సర్వాధికారి దినము ............................................ప్రకటన 1:10
8. మహా దినమైన తీర్పు దినము.................................. యూదా 1:6
9. కడవరి దినములు............................................. 1 తిమోతి 4:1
10. రక్షణ దినము.................................................. 2 కొరింథీ 6:2
11. **బైబిలులో వ్రాయబడిన అనేక దినములు.......................?????**

ఈ అన్ని దినములు సమానం కావే. ఏ దినానికి ఆ ప్రాముఖ్యత ఉంది. అన్ని దినాలు సమానం అనడం వేశ్యలక్ష్యణం. ఆయన పరిశుద్ధపరచి, ఆశీర్వదించిన దినమును సామాన్యదినంగా మాట్లాడు ప్రతీ బోధకునిలోను వేశ్య ఆత్మ ఉన్నట్లే. గనుక అన్ని దినాలు సమానమని బోధించువారు వేశ్య ఆత్మ గలిగిన బోధకులు యెహెజ్కెలు 23:38.

అపోస్తలులు అన్ని దినాలు ఆరాధన చేసారనే వాదను చూద్దాం! సరే కొద్దిసేపు మీ వాదన ప్రకారమే మీరు అన్ని దినములూ యావేఆలయంలో కూడుకుంటున్నారా? అన్ని దినములూ మీరు ఆరాధన చేస్తున్నారా? ఒక్క ఆదివారం కూడుకుంటూ అ॥కార్య 2:46 చూపించడం మోసం కాదా? అన్ని దినాలు సమానమే, దినాలతో సంబంధం లేనపుడు **(సమయాన్ని చూడడానికి గడియారం, తేదీలను చూడడానికి క్యాలెండరు మీకు ఎందుకు?)** మహావేశ్య, మహాబబులోను ప్రవేశపెట్టిన ఆదివారపు ఆరాధన రోజునే మీరు కూడుకోవటంలో మీరు వేశ్యలని ఋజువుపర్చుకొనుటయేగదా? మిగతా రోజులలో తమరు ఎవరూ యావె ఆలయంలో కనబడరే? ఇంటింటా రొట్టె విరుస్తున్నారా? అసలు రొట్టె అంటే ఏమిటో బైబిల్లో ఏ రొట్టె దేనికి సాదృశ్యమో మీకు తెలియదే?

పులియని రొట్టెకు – పస్కారొట్టెకు – మాములురొట్టెకు తేడా చెప్పండి. 1పేతురు 3:15,16 ప్రకారం హేతువడుగు వానికి సమాధానం చెప్పమంటుంటే శాస్త్రులు, పరిసయ్యుల్లా నోరు మూసుకోవడం ఏమిటి? మౌనం వహించడమేమిటి? దొంగల్లా జారుకోవడం ఏమిటి? సమాధానం చెప్పలేని మీరు ఏరకం బోధకులు? ప్రశ్నలకి జడిసే మీరు అపోస్తలులెలా అవుతారు? దినములను గూర్చి సమయములను గూర్చి, కాలములను గూర్చి బోధించలేని (కీర్తన 104:19, యోబు 24:1, యిర్మియా 8:7, యెషయా 1:3) మీరు ఆదివారం

పునరుత్థాన దినమనడం, ఆదివారం ఆరాధనకి యావేఆలయమునకు రమ్మనడం మోసం కాదా? మీరు దొంగ బోధకులైయుండి మాకేమి నీతులు నేర్పుతారు?

**సమాజంగా కూడుట మానక (హెబ్రీ 10:24) అంటే సబ్బాతుదినమున ఆరాధనకు కూడటం మానక అని;** సమాజమందిరాలన్నీ సబ్బాతు రోజునే తెరవబడతాయి. పనిచేసే ఆరు దినములు (ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర,) యావె ఆలయం మూయబడి సబ్బాతురోజున, నెలపొడుపు రోజున తెరువబడి ఉంటుందని యెహెజ్కేలు 46:1, లూకా 13:14 చదివి గ్రహించండి. మీరు చెత్త (యిర్మీయా23:28) బోధిస్తూ సత్యమును బోధించే మమ్ములను వెక్కిరించుట ద్వారా మీరు సాతాను సంబంధులని ఋజువు పర్చుకొనుటయే. సాతాను వాక్యం ముందు నిలబడలేదు.

**సబ్బాతుని పాటించుట అనునది మెస్సీయ మాదిరి (లూకా 4:16) అపోస్తలుల మాదిరి (అ॥కార్య 17:2)** సబ్బాతుని ద్వేషించుట, కాదనుట దయ్యపు మాదిరి. నీ క్రియలను బట్టే నీవెవరో తెల్సుకోవచ్చును. **కళ్ళుమూసుకొని బోధించడం, ప్రార్థన అంటూ బయలు భక్తుల్లా (1 రాజులు 18:28) కేకలు పెట్టడం, రంకెలు వేయడం, వాక్యంతో మాట్లాడదాం రండి అంటే పారిపోవడం, ఒకవేళ మాట్లాడితే బి.పి. రైజ్ అయిపోయి టెన్షన్ తెచ్చుకుని ఏడ్వడం, పెద్ద పెద్ద కేకలు వెయ్యడం ఇవి దయ్యపు లక్షణాలు. లోపల దయ్యపు ఆత్మ ఉంటేనే బయటకు ఈ లక్షణాలు కనబడతాయి.**

**ఆయనను ఎరిగియున్నానని చెప్పకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు 1. యోహాను 2:4.**

**నీవు నిజంగా ఆయనను ప్రేమిస్తే ఆయన ఆజ్ఞలను గైకొనాలి. యోహాను 14:21.**

1. మారుమనస్సు పొందడం ఒక ఆజ్ఞ : .........................అ॥కార్య 17:30
2. బాప్తిస్మం పొందడం ఒక ఆజ్ఞ : .......................అ॥ కార్య 2:38, 10:48
3. తోటి సహోదరులను ప్రేమించడం ఒక ఆజ్ఞ ...............2 యోహాను 5-7
4. సమాజంగా కూడటం ఒక ఆజ్ఞ : ..........హెబ్రీ 10:24, 1 కొరంథీ 14:26
5. ఒకరి పాదములు ఒకరు కడగడం ఒక ఆజ్ఞ : ........యోహాను 13:14,15
6. రొట్టె ద్రాక్షరసం తీసుకోవడం ఒక ఆజ్ఞ : .................1 కొరి. 11:23,24
7. సమాజకాపరికి లోబడి ఉండడం ఒక ఆజ్ఞ : .................హెబ్రీ 13:7,17.

ఇలాంటి ఆజ్ఞలు ఇంకా ఎన్నో ఉన్నాయి మత్తయి 28:20. **నాకు ఆయన అజ్ఞలతో సంబంధంలేదు, బాప్తిస్మంతో సంబంధంలేదు, సహవాసంతో సంబంధంలేదు, పాదాలు కడగవసిందిలేదు, రొట్టె - ద్రాక్షారసం అవసరంలేదు, ఎవరికి లోబడవలసిందిలేదు, ఆయన దినాలతో సంబంధంలేదు, ఆయన నియామక కాలములు ఆవసరంలేదు, అనేది దయ్యపు ఆత్మ. ఈ దయ్యపు ఆత్మ ఆయన ధర్మశాస్త్రానికి లోబడదు (రోమా**

**8:7)** ఆయన ఆజ్ఞలను గైకొనకుండా ఏదోసోదె చెపితే సాతాను సంబంధులు మోసపోతారేమో గాని పరమతండ్రి బిడ్డలు మోసపోరు. 1 సమూ 15:10-13, 14-22-24. గనుక వాళ్ళ క్రియలను బట్టి, వాళ్ళ బోధను బట్టి వాళ్ళు ఎవరో మనం తెలుసుకోగలం. గనుక ముందు ఆయన ఆజ్ఞలకు విధేయులు కండి.

**నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు యోహాను 14:21.**

**నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక సర్వాధికారీ, సర్వాధికారీ అని నన్ను పిలుచుట ఎందుకు? లూకా 6:46.**

**క్రియలు లేని విశ్వాసం మృతమే గదా? యాకోబు 2:26**

**క్రియలు లేని నీ సోది భక్తి ఎక్సపోజ్ చెయ్యక నీ క్రియలు చూపించు. సర్వాధికారి యొక్క కాలములను సమయములను దినములను వెంబడించు.**


వివరములకు సంప్రదించండి :

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253,** ఫోన్ : 08862 - 227613 సెల్ : 9908831613